# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499




## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య కీలక ఒప్పందం

**టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ కీలక ముందుడుగు**

**నారా లోకేశ్ చొరవతో రాష్ట్రానికి మరింత మెరుగైన ఏఐ సాంకేతికత**

**ముందుకొచ్చిన గూగుల్**

**కుదిరిన ఎంవోయూ**

6లో



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు.

## అలాంటి షాక్‌లు ఇక ముందు ఉండవు: మహా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్

**2019 నుంచి 2022 మధ్య సవాళ్లు చూశామన్న ఫడ్నవీస్**

**ప్రభుత్వంలో అలాంటి షాక్‌లు భవిష్యత్తులో ఉండవని ధీమా**

**ప్రమాణానికి ముందు షిండే ప్రసంగం... అడ్డుకున్న గవర్నర్**




ఇది వరకు చూసిన షాక్‌లు ఇక ముందు చూడబోమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. 2019 నుంచి 2022 వరకు ఎన్నో సవాళ్లను చూశామన్నారు. శివసేన (పార్టీ ఒక్కటిగా ఉన్నప్పుడు)తో కలిసి పోటీ చేసిన బీజేపీ నాడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తర్వాత శివసేన (ఉద్ధవ్ ఠాక్రే)తో వచ్చిన విభేదాలు వచ్చాయి. ఆ తర్వాత ఉద్ధవ్ ఠాక్రే సీఎం అయ్యారు. ఆ తర్వాత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని

6లో

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం: రేవంత్ రెడ్డి

**కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్న ముఖ్యమంత్రి**

**ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని వ్యాఖ్య**

**కేసీఆర్ సభకు వచ్చి సూచనలివ్వాలని విజ్ఞప్తి**




తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానిస్తామని, మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి ఆయనను ఆహ్వానిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

8లో




# కార్యనిర్వహణాధికారివారి అధికార బాధ్యతల స్వీకరణ



**శ్రీశైలం డిసెంబర్ 5 పల్లె వెలుగు** దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా నియమితులైన శ్రీఎం. శ్రీనివాసరావు (05.12.2024) పరిపాలనాభవనములో అధికార బాధ్యతలను స్వీకరించారు.

బాధ్యతల స్వీకరణకు ముందు వారు ఆలయములో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకుని పూజాదికాలను జరిపించుకున్నారు.

అధికార బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రావడం తన పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానన్నారు. శ్రీస్వామిఅమ్మవార్లను సేవించుకునేభాగ్యం కలగడం తన అదృష్టమన్నారు. శ్రీ భ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల కృపతో ఈ అవకాశం లభించిందన్నారు.

కార్యనిర్వహణాధికారిగా భక్తులకు సేవచేసే అవకాశం కూడా లభించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు.

ప్రభుత్వం శ్రీశైలక్షేత్రాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబునాయుడుగారు, గౌరవ ఉపముఖ్యమంత్రివర్యుల శ్రీ పవన్ కల్యాణ్ గారు, గౌరవదేవదాయశాఖామాత్యులు శ్రీఆనం రామనారాయణరెడ్డిగారు, మానవ వనరుల అభివృద్ధిశాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ గారు, స్థానిక పార్లమెంట్ సభ్యులు శ్రీమతి శబరిగారు, స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డిగారు శ్రీశైలక్షేత్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. వారి సూచనలతోనూ మరియు ఉన్నతాధికారులు, దేవస్థాన అర్చకస్వాములు, వేదపండితులు, ఇతర సిబ్బంది సహాయ సహకారాలతో శ్రీశైలక్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా తనకు పూర్తి సహకారాలు అందించి క్షేత్రాభివృద్ధికి పాటుపడాలని సిబ్బందికి సూచించారు. నారా


ముఖ్యంగా భక్తులకు తగిన వసతి, సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదవితరణ పట్ల



ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఇంకా వారు మాట్లాడుతూ సిబ్బంది అందరు కూడా అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. రాబోయే జనవరిమాసంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలను, ఫిబ్రవరిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను, మార్చిలో ఉగాది మహోత్సవాలను నిర్వహించాల్సిఉందన్నారు. ఆయా ఉత్సవాల నిర్వహణకు ప్రణాళికబద్దంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు.

కాగా బాధ్యతల స్వీకరణ సందర్భంగా అర్చకస్వాములు, వేదపండితులు కార్యనిర్వహణాధికారి వారికి ఆశీర్వచనాలను అందించారు. పలువురు అధికారులు, సిబ్బంది శుభాభినందనలు తెలియజేశారు.



నంద్యాల గోల్డెన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులైన శ్రీకాంత్ రెడ్డి , స్నేహలత లను ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్

## ప్రపంచ నేల దినోత్సవం...



### ఆరోగ్యకరమైన నేలతో ఆరోగ్యకరమైన సమాజం...

**వెలుగోడు డిసెంబర్ 05 పల్లె వెలుగు**

వెలుగోడు మండలం వెలుగోడు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు గురువారం ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ నరేంద్ర, యాగంటి పల్లి కెవికే శాస్త్రవేత్త భార్గవ్, జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%౫% మన ఆహారం 90% నేల నుండి వస్తుందని, మొక్కలకు అవసరమైన సహజంగా లభించే 18 రసాయన మూలకాలలో 15 మూలకాలు భూమి నుంచి లభిస్తాయని తెలిపారు. అయితే వాతావరణం మార్పులు మానవ కార్యకలాపాల నేపథ్యంలో నేలలు క్షీణించబడుతున్నాయని, సహజ సమతలను దెబ్బతీస్తుందని, అన్ని రకాల జీవులకు నీటి చెరపాటు, లభ్యతను తగ్గిస్తుందని, ఆహారంలో విటమిన్లు, పోషకాల స్థాయిని తగ్గిస్తుందని తెలిపారు. తక్కువ నేల దున్నుట, సహజ ఎరువులు, సేంద్రియ పదార్థాల జోడింపు, కవర్ పంట వంటి స్థిరమైన నేల నిర్వహణ పద్ధతులు, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచి కాలుష్యాన్ని తగ్గించడం, నీటీ నిలువలను మెరుగు పరుస్తుంది. ఈ పద్ధతుల వల్ల నేల జీవ వైవిధ్యాన్ని సంరక్షిస్తాయని, సంతానోత్పత్తిని మెరుగుపరుస్తాయని, వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పోరాటంలో కీలకపాత్ర పోషిస్తూ కార్బన సేంద్రీయం పెరుగుదలకు దోహదం చేస్తాయని తెలిపారు.

**ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ**

ఆరోగ్యకరమైన నేల యొక్క ప్రాముఖ్యతపై దృష్టి కేంద్రీకరించడానికి మరియు నేల వనరుల స్థిరమైన



నిర్వహణ కోసం వాదించడానికి ప్రపంచ నేల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 5 న నిర్వహిస్తారు. నేల జీవవైవిధ్యాన్ని నిర్ధారించడం మరియు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, కోతను మరియు కాలుష్యాన్ని తగ్గించడం, నీటి వడపోత మరియు నిల్వను మెరుగుపరచడం, స్థిరమైన మరియు స్థితిస్థాపకమైన అగ్రిఫుడ్ వ్యవస్థలను సాధించడం ముఖ్య ఉద్దేశం.థాయ్‌లాండ్ రాజు దివంగత భూమిబోల్ అదుల్యదేజ్ యొక్క అధికారిక పుట్టినరోజుకు అనుగుణంగా డిసెంబర్ 5వ తేదీన ప్రపంచ స్థాయిలో ప్రపంచ నేల దినోత్సవంగా జరుపుకుంటారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కే స్టాఫ్, స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవోస్ కాలనీవాసి నాగరాజు కుటుంబం హత్య చేసుకోకుండా కాపాడి తక్షణమే నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్..

### ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వ



**నంద్యాల జిల్లా బ్యూరో డిసెంబర్ 6పల్లె వెలుగు** నంద్యాల ఎన్జీవో కాలనీ లో నివాసి నాగరాజు కుటుంబం ఆత్మహత్య చేసుకోకుండా కాపాడవలసిన బాధ్యత పోలీసు అధికారుల పైన ప్రభుత్వం పైన ఉన్నది అయినా పోలీసు అధికారులకు తెలియజేసిన న్యాయం జరగలేదని నాగరాజు తెలిపా రు .

బాడుగకు ఉన్న వారిని పోలీసు వారు ఖాళీ చేయించి న్యాయం జరగడం లేదంటే ప్రతి వారము పోలీస్ ఆఫీసులో కలెక్టర్ ఆఫీస్ లో జరిగే స్పందనకు ప్రయోజనం ఏమిటి ఈ విధంగా ఒక కుటుంబ సభ్యులు చనిపోతామని తెలియజేయడమే ప్రభుత్వ నిర్లక్ష్యం అలాగే ఆ కుటుంబం యొక్క తప్పుడు ఆలోచన మరియు నేడు ఆర్యవైశ్య సంఘ ము టిడిపి నాయకులు వారి పట్ల చేసిన న్యాయం ఏమిటి అని ప్రశ్నించవలసి వస్తుంది పార్టీలు సంఘాలు అధికారులు డబ్బున్న వాళ్లకే పనిచేస్తాయి అనే ఆలోచన ప్రజల్లో వస్తుంది గతంలో అబ్దుల్ సలాం విషయంలో అదేవిధంగా జరిగినది అలాగే బలిజ సామాజిక వర్గం కుటుంబం చనిపోయినప్పుడు ఆ విధంగా ఆలోచన వచ్చింది ఒక దళిత యువకుడు నందిపల్లె దగ్గర సూసైడ్ నోట్ పెట్టి చనిపోయినప్పుడు కూడా ప్రభుత్వాలపైన పోలీసు అధికారుల పైన నమ్మకం పోయింది ఇప్పటికైనా మేల్కొని ఆ కుటుంబానికి వెంటనే న్యాయం చేయండి అని ఆర్యవైశ్య సంఘము పెద్దలందరూ ప్రభుత్వా లు నిలదీయండి ప్రతి కు లంలో కుల సంఘాలు పెట్టి కుల పెద్ద లాభపడుతున్నాడు కులంలో ఉన్న వారికి న్యాయం జరగడంలేదని ప్రతి కులం లో ఉన్నవాళ్లు నేడు నంద్యాల చర్చిస్తున్నాను

ఆర్యవైశ్యులకు కర్నూల్ నుండి మంత్రి ఉన్నారు అలాగే గూడా చైర్మన్ ఉన్నాడు ముస్లింలకు కూడా మంత్రి ఉన్నారు కార్పొరేషన్ చైర్మన్ ఉన్నాడు కానీ ఆ రాజు కుటుంబానికి ఉన్న ముందు అబ్దుల్ సలాం నిందితులకు చట్టపరమైన చర్యలు తీసుకోలేదు

అన్ని కుల సంఘాల్లో ఉన్నవారు నేను చర్చనీయాంసము నది తీరేంతవరకు నది దాటిన తర్వాత బోడెన్న అంటున్నారని అన్ని పార్టీల వారు తెలియజేస్తున్నారు వీటిని మార్చుకోకపోతే నష్టపోయేది సంఘాల పెద్దలే అని తెలియజేస్తూ నాగరాజు కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి నంద్యాల.

## ఏజాస్ అహ్మద్ టీచర్ పై దాడిచేసి హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.

**-ఉపాధ్యాయులకు దిక్కెవరు...ప్రభుత్వమే రక్షణ కల్పించాలి..!**

**-రేపు విద్యాసంస్థలు బంద్ ప్రకటిస్తున్నాం.**

**-అపుస్మా జిల్లా అధ్యక్షులు బిజ్జం.సుబ్బారెడ్డి.**

**నంద్యాల జిల్లా బ్యూరో. డిసెంబర్ 06 పల్లె వెలుగు** అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంతంలోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయుడిపట్ల విద్యార్థులు వ్యవహరించిన తీరు దారుణమని, ఈ విచారకర సంఘటనను ఖండిస్తున్నామని నంద్యాల జిల్లా ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. అపుస్మా నంద్యాల జిల్లా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజ్జం మాట్లాడుతూ అనునిత్యం విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు తీసుకెళ్లాలని తపించే ఉపాధ్యాయులకు జరుగుతున్న పరిణామాలకు దిక్కెవరన్నారు. పరబ్రహ్మ స్వరూపమైన గురువుకు విద్యార్థులను సరైన మార్గంలో ఉంచాలని దండిస్తే రాక్షసుడు అంటారు, లేకపోతే దండగమారోడు అంటారు నిర్ణయం ఎటూ తేల్చుకోలేక సతమతమవుతున్నామని అన్నారు. విద్యార్థులను శిక్షించే క్రమంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే రకరకాల సంఘాల నుంచి వచ్చే విమర్శలు దాడులు ప్రభుత్వ అధికారుల ఒత్తిళ్లతో బిక్కు బిక్కుమంటూ వృత్తిలో కొనసాగుతున్నామన్నారు. ఓవైపు కుటుంబ ఒత్తిళ్ళు, ఆరోగ్య ఆర్థిక ఒత్తిళ్ళు ఉన్నప్పటికీ గౌరవ మర్యాదలకోసం వృత్తిలో కొనసాగుతూ విద్యార్థి ఎదుగుదలే తన ప్రపంచంగా భావిస్తున్న ఉపాధ్యాయులకు రక్షణ కరువైందన్నారు. కావున ప్రభుత్వం ఈ అంశంలో పునరాలోచించాలని కోరారు. విద్యావ్యవస్థపై ఉపాధ్యాయుల విధి విధానాలపై విద్యార్థి సంఘాలు చూపుతున్న మరియు చేస్తున్న దుష్ప్రచారాలు వ్యతిరేఖతలే ఈ పరిస్థితులకు కారణాలన్నారు. చదువురాని, ప్రతిభ లేని, దుర్వ్యాసనాలకుగురై జీవనం కొనసాగిస్తున్న కొన్ని నకిలీ విద్యార్థి సంఘాలనాయకులు గురువుల



పట్ల సామాజికంగా ప్రతికూలతలు వ్యక్తం చేసి విద్యార్థుల్లో నెగెటివ్ భావాలు, నిర్లక్షపు భావాలు రావడానికి ప్రధాన కారకులని బిజ్జం అన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులకు, విద్యాసంస్థలకు చట్టబద్ధత రూపంలో రక్షణ చర్యలు చేపట్టాలని బిజ్జం అభ్యర్థించారు. అలాగే ఉపాధ్యాయుడి మరణంపై ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లాలో ఉన్న అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకుల మరియు మేధావి సంఘాల నాయకుల సంఘీభావంతో మద్దతు కోరుతూ రేపు విద్యాసంస్థలు బంద్ ప్రకటించాలనికోరుతున్నాం. ఈ సమావేశంలో జిల్లా సెక్రటరీ భాస్కర్, ట్రెజరర్ హుస్సేన్ భాషా పాల్గొన్నారు.

## నేటి నుంచి మండలంలో రెవెన్యూ సదస్సులు,



**ఆత్మకూరు డిసెంబర్ 5 పల్లె వెలుగు** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు నేటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ రత్న రాధిక తెలిపారు, ఈ సందర్భంగా తహశీల్దార్ రత్న రాధిక మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తామని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ సదస్సులు డిసెంబర్ 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ 2025, సంవత్సరం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సులు నిర్వహించడంజరుగుతుందన్నారు, 6, తేదీ ఇందిరేశ్వరం, 10వ తేదీ కురుకుంద, 13వ తేదీ ఆత్మకూరు, 17 వ తేదీ వడ్ల రామాపురం, 18వ తేదీ కరివేన,20వ తేదీ పిన్నాపురం, 26వతేదీసిద్దాపురం,2025,సంవత్సరం 2తేదీన సిద్ధపల్లి, 4వ తేదీ నల్ల కాల్వ, ఏడవ తేదీ కృష్ణాపురం, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడంజరుగుతుందన్నారు,ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు రైతులు రెవిన్యూ సదస్సులో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకొనిపరిష్కరించుకోవాలని కోరారు,

## మన్నే దీయాన్ష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మద్దిలేటిస్వామిని దర్శించుకున్న మన్నే కుటుంబ సభ్యులు.

**డోన్,పల్లె వెలుగు డిసెంబర్ :05** తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి కుమారుడు మన్నే దీయాన్ష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆర్.ఎస్.రంగాపురం , మద్దిలేటిస్వామి పుణ్యక్షేత్రం నందు యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి , తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతి పై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 195 శుక్రవారం 6-12-2024 పేజీలు : 8


# పీడీఎస్ బియ్యం

## అక్రమార్కులపై పీడీయాక్ట్ కింద కేసులు




**ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష**

**రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని సూచన**

**నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టాలని ఆదేశం**

**6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టీకరణ**

పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు.

-మిగతా8లో



## రైతుల ఆందోళనపై

# కృష్ణా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం

**ధాన్యం కొనుగోళ్ల అంశంపై కృష్ణా జిల్లా రైతుల ఆందోళన**

**చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులు**

**కృష్ణా జిల్లా కలెక్టర్ కు చంద్రబాబు ఆదేశాలు**

**వెంటనే వల్లూరిపాలెం వెళ్లిన కలెక్టర్**

ధాన్యం కొనుగోళ్ల అంశంలో కృష్ణా జిల్లా వల్లూరిపాలెం రైతులు ఆందోళన చేపట్టారు.

ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. రైతుల ఆందోళనపై కృష్ణా జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు.

ఈ అంశంలో అధికారుల నిర్లక్ష్యం కారణమైతే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


ధాన్యం సేకరణలో ప్రభుత్వ విధానాలను అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో కృష్ణా జిల్లా కలెక్టర్ వెంటనే వల్లూరిపాలెం వెళ్లారు. రైతులు నష్టపోకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం కోసం ముంబై చేరుకున్న అమిత్ షా, చంద్రబాబు

**ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్న జేపీ నడ్డా, గడ్కరీ**

**ముంబైకి చేరుకున్న యోగి ఆదిత్యనాథ్, మోహన్ యాదవ్, భజన్ లాల్ శర్మ**

**ఫడ్నవీస్‌పై పెద్ద బాధ్యత ఉందన్న భార్య అమృత**




బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ మరికొద్దిసేపట్లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ముంబై చేరుకున్నారు. అలాగే, బీజేపీ, ఎన్డీయే కూటమి రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కూడా ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు ముంబై చేరుకున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ వచ్చారు.

8లో



# పని చేయాలంటే ఉండండి..

# లేదంటే వెళ్లిపోండి

**సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు**

**రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే అసంతృప్తి**

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే పరిటాల సునీత తీ వ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ గు రువారం అనంతపురం నగరం లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మా ట్లాడారు. గతంలో చెన్నేకొత్తపల్లి, రామ గిరి, రాప్తాడు మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులకు చెప్పినా, ఇప్పటి వరకు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. గత వైసీపీ ప్రభు త్వంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగారన్నారు. తమ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి ప్రజలకు రాకూడదనే ఉ ద్దేశ్యంతో మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వ హించామ న్నారు.ప్రభుత్వం మారినా రెవెన్యూ అధికారుల్లో అదే ని ర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. చిన్న చిన్న సమస్యల పరిష్కా రం కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సి వస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికా రుల నుంచి ఆదేశాలు వచ్చినా... కింది స్థాయి అధికారులు స్పందించడం లేదన్నారు. గతంలోలాగా నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఇష్టం లేకపోతే..

-మిగతా8లో

## ఈ పాలన ఇందిరమ్మ నాటి ఎమర్జెన్సీని తలపిస్తోంది: కవిత

**సీఐని ప్రశ్నించినందుకు కౌశిక్ రెడ్డిపై కేసు పెట్టారన్న కవిత**

**ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరిక**

**అక్రమ కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

8లో




## శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సి-59

**యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ఉపగ్రహాలను మోసుకెళ్లిన రాకెట్**

**ఈ సాయంత్రం 4.04 గంటలకు ముగిసిన కౌంట్ డౌన్**

**నిప్పులు చిమ్ముతూ రోదసికి ఎగిసిన పీఎస్ఎల్వీ-సి59**




## పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అంశంలో హైకోర్టు కీలక ఆదేశాలు

**భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై నివేదిక కోరిన హైకోర్టు**

**ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందన్న ఏఏజీ**

**నాణ్యమైన భోజనం కోసం నిధులను 40 శాతం పెంచినట్లు చెప్పిన ఏఏజీ**




పాఠశాల్లలో విద్యార్థులకు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. భోజనం

8లో

# కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత



ఆంధ్రప్రదేశ్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా పార్టీ నేతలతో గురువారం సమావేశమైయ్యారు. తాడేపల్లిలోని కార్యాలయంలో పార్టీ నేతలతో వైస్ జగన్ మాట్లాడారు. 6 నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి నేతలు అసత్య హామీలు ఇచ్చారని మండిపడ్డారు. అన్ని నియోజకవర్గాల ప్రజలతో మమేకమౌతామని వైఎస్ జగన్ అన్నారు. జిల్లాలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల తరుపున నిలబడాల్సిన సమయం వచ్చిందని పార్టీ కార్యకర్తలకు జగన్ పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్యేలు కళావతి, రెడ్డిశాంతి, ఎంపీపీలు జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి, భవిష్యత్ కార్యచరణపై శ్రీకాకుళం జిల్లా నాయకులతో చర్చించారు. వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యకర్తలకు జగన్ దిశానిర్దేశం చేశారు.

## బెడ బుడగజంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలి.

**ఏపీ ప్రభుత్వ ప్రతిపాధనను ఆమోదించాలి.**

**కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి**

8లో



# ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక శ్రీశైలం ప్రాజెక్టు

నంద్యాల జిల్లా బ్యూరో :-శ్రీశైలం డిసెంబర్ 06 పల్లె వెలుగు

డిసెంబర్ 5వ తేదీన శ్రీశైల మండల కేంద్రమైన ప్రాజెక్టు నియోజకవర్గం నూతన కమిటీ సమావేశంలో కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించినలి

ఏ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు శ్రీశైలం నియోజకవర్గం నూతన కమిటీ సమావేశం శ్రీశైలం నెట్ ఫంక్షన హాలు నందుపట్టణంలోని నందు నాయకులు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిదులుగా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు పాల్గొన్నారు.

సమావేశం అనంతరం శ్రీశైలంనియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మల్లేష్, మహేష్ తో 9నూతన కమిటీని ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు ప్రకటించారు.

ఈ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం శ్రీశైలం నెక్ట్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని వారు ఆరోపించారు. వివిధ శాఖలో రాష్ట్రంలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ ఏమాత్రం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు నారా లోకేష్ గారు యువగలం పాదయాత్రలో యువతకు అనేక రకాల హామీలు ఇచ్చి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్నటువంటి అన్ని రకాల పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేడు వందరోజుల పాలన పూర్తయినటువంటి నేపథ్యంలో ఏ ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగులను నట్టేట ముంచడం బావ్యం కాదని వారు హెచ్చరించారు. కావున కూటమి ప్రభుత్వం తక్షణమే ఆలోచన చేసి మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఆయా జిల్లాల్లో స్థానికంగా ప్రభుత్వ పరిశ్రమలు నెలకొల్పి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ అవకాశాలు కల్పించలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి నెలకు 5000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే





ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతాని వారు హెచ్చరించారు. సమావేశం అనంతరం శ్రీశైలం నియోజకవర్గ ఏఐవైఎఫ్ నూతన కమిటీని 9మందితో శ్రీశైలం ఏఐవైఎఫ్ నూతన కమిటీని జిల్లా కార్యదర్శి నాగరాముడు, ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐయఫ్ అంజి ,నవీను ,గాలయ్య, శివ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు చక్కటి అవకాశం

## ఈనెల 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు

కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 5 పల్లె వెలుగు

గ్రామాల్లో అన్ని రకాల రెవెన్యూ, వ్యక్తిగత భూ సమస్యల పరిష్కారానికి.. రెవెన్యూ సదస్సులు.. ఒక చక్కటి అవకాశమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల ప్రణాళిక, కార్యాచరణపై జేసీ అదితి సింగ్ తోకలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బద్వేలు ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా. దాసరి సుధ, పలువురు రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖ అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల్లో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ నెల 6వ తేదీ నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రణాళిక ప్రకారం నిర్ణయించిన తేదీలో, నిర్దేశించిన మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఉదయం 9 గం??ల నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు.

రెవెన్యూ సదస్సు నిర్వహణ అధికార బృందంలో మండల రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, మండల సర్వేయర్, దేవాదాయ శాఖ, వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, పోలీసు అధికారులు, బ్యాంకర్లు మరియు వ్యవసాయ శాఖ ప్రతినిధులు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై. గ్రామానికి సంబందించిన అన్ని రకాల రెవెన్యూ వ్యక్తిగత భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.



ఈ రెవెన్యూ సదస్సులలో ఆర్డీవో స్థాయి నుండి గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫారెస్ట్, ఎండోన్మెంట్, పోలీసు అధికారులతో పాటు.. రిజిస్ట్రేషన్ అధికారులు, బ్యాంకర్లు, సహకార బ్యాంకు అధ్యక్షులు, అనుబంధ శాఖల అధికారులు తప్పక హాజరై సమస్యలపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయిలో చర్చకు వచ్చిన సమస్యలను మండల, డివిజన్, జిల్లా స్థాయిలోనే పరిష్కారం చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఒకవేళ జిల్లా పరిధిలో పరిష్కారం కాకపోతే రాష్ట్రస్థాయిలో సమీక్షించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సుల పర్యవేక్షణ కోసం ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల నిర్వహణలో అధికారులు.. స్థానిక ప్రజాప్రతినిధులను పూర్తిస్థాయిలో భాగస్వామ్యం చేసుకుంటూ.. సదస్సులను విజయవంతం చేయాలని, గ్రామీణ.ప్రాంత ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సదస్సుల నిర్వహణపై అందరికీ సమాచారం అందజేయాలన్నారు. అధికారుల బృందాలు తమ గ్రామాల పర్యటన గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించేలా ముందస్తుగా షెడ్యూల్ పై విస్తృత ప్రచారం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామ రెవెన్యూ సిబ్బంది ద్వారా రెవెన్యూ సదస్సులపై ముందుగా గ్రామాలలో కరపత్రాల పంపిణీ చేస్తూ.. టాంటాం వేయించడం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతు కార్మిక సంఘాల, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 5 పల్లె వెలుగు

రైతులభూ సమస్యలు మరియు ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ మల్లికార్జున రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగ బోవు రెవెన్యూ సదస్సుల లో భాగంగా రుద్రవరం మండలం లో 6-12-2024 వ తేదీ నుండి 8-01-2025 వ తేదీ వరకు ప్రతి రెవెన్యూ గ్రామం లో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరూ ఈ అవకాశం ను ఉపయోగించుకొని వారికి గల భూ సమస్యలు/ఇతర రెవెన్యూ సమస్యలను పరిష్కారం కొరకు అర్జీలు ఇవ్వవచ్చును. ఈ రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ మరియు సిబ్బంది, ఎండోమెంట్ %డ% వక్ఫ్ అధికారులు కూడా పాల్గొంటారు. అర్జీలు తీసుకొని, రశీదు ఇచ్చి, 45 దినములలోగా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు.


## నాగరాజు కుటుంబ సమస్యలు పోలీసులు పరిష్కరించి రక్షణ కల్పించాలి



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05. పల్లె వెలుగు నంద్యాల పట్టణంలో

ఎన్జీవో కాలనీ లో నివసిస్తున్న నాగరాజు కుటుంబం ఆత్మహత్య చేసుకోకుండా కాపాడవలసిన బాధ్యత పోలీసు అధికారుల పైన ఉన్నదని వెంటనే నాగరాజు కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించి వారిసమస్యను పరిష్కరించాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నంద్యాల పట్టణంలో గతంలో అబ్దుల్ సలాం కుటుంబము పోలీస్ అధికారాలు నిర్లక్ష్యంతోనే ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని. అదే విధంగా మున్సిపాలిటీ కార్మికుడు అధిక వడ్డీలు కట్టలేక పోలీసులు ఆశ్రయించిన పట్టించుకోకపోవడంలతో ఆత్మహత్యగా చేసుకోవడం జరిగింది అని ఇదే తరహాలో కొంతమంది పట్టణ ప్రజలు ప్రభుత్వ పోలీస్ అధికారులకు సమస్యలు పరిష్కరించాలని చెప్పి ప్రభుత్వానికి తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోకపోవడంతో వారు తమ బాధలు ఎవరు చెప్పుకోలేక తీవ్రంగా కృంగిపోతున్నారని విమర్శించారు.జిల్లా కలెక్టర్ నిర్మిస్తున్న ప్రజావేదిక లో ప్రజలకు ఉన్న సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా జిల్లా పోలీస్ అధికారిఎస్పీ కార్యాలయంలో జరుగుతున్న పరిష్కార వేదికలు కూడా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరి ఉన్నాయని జిల్లా ఉన్నతాధికారులు సమస్యలు పరిష్కరించాలని కింది స్థాయి పంపిన కిందిస్థాయి అధికారులు నిమ్మకు నీరొచ్చినట్టు ఉండడం వల్లే ప్రజలు ఇలా ఆత్మహత్యలు వైపే శరణ్యం అంటున్నారని ఇప్పటికైనా జిల్లా అధికారులు ఆర్యవైశ్య నాగరాజు కుటుంబంసమస్యను వెంటనే పరిష్కరించి వారిని ఆదుకోవాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి తాసిల్దార్ జ్యోతిరత్నకుమారి




ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 5, పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండల పరిధిలో ఈనెల 6 వ తేదీ నుండి జనవరి 8 వ తేదీ వరకు జరిగే గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. గురువారం తమ కార్యాలయం లో ఆమె మాట్లాడితూ రాష్ట్ర ప్రభుత్వం, నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ మండలం లోని ప్రతి రెవెన్యూ గ్రామం లో ఈనెల 6 వ తేది నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రజల నుండి భూ సమస్యల, తదితర రెవెన్యూ సమస్యల పై అర్జీలను స్వీకరించి తగు పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ సదస్సుల నందు ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేసి మి సమస్యలకు పరిస్కారం పొందాలని ఆమె తెలిపారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు





## 20 పోలింగ్ కేంద్రాలలో 91.60శాతం పోలింగ్ నమోదు

## పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు చీఫ్ బ్యూరో, డిసెంబర్, 5 పల్లె వెలుగు ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏలూరు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.

గురువారం ఏలూరు కోట దిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో , చాటపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ కె.వెట్రిసెల్వి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 20 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ సాగిందన్నారు. జిల్లాలో మొత్తం 2,667 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో 2,443 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా, వీరిలో 1387 మంది పురుషులు 1056 మంది మహిళలు ఉన్నారన్నారు.జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకున్నారు. జిల్లాలో సాయంత్రం నాలుగు గంటల వరకు 91.60 శాతం పోలింగ్ నమోదైనట్టు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఓటింగ్ సరళిని పర్యవేక్షించేందుకు ఏలూరు కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం ఓటింగ్ సరళిని పర్యవేక్షించడం జరిగింది. పోలింగ్ కేంద్రాలు సందర్శించిన జిల్లా కలెక్టర్ బ్యాలెట్ బాక్స్ లకు వేసిన సీళ్ల ను పరిశీలించారు .పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు సహాయకారిగా ఉండేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డస్కులను కూడా ఏర్పాటు చేశామని, అదేవిధంగా



ప్రధమ చికిత్స కేంద్రాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భారీ భద్రత మధ్య సురక్షితంగా కాకినాడలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరుగుతుందన్నారు.డిసెంబర్ 9న కాకినాడలో ఓట్ల లెక్కింపు ఉంటుందని,అనంతరం ఫలితాలు వెల్లడి చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత జిల్లా అధికారులు,పోలీసు శాఖ అధికారులు,సిబ్బంది,ఎన్నికల అధికారులు,సిబ్బంది సమిష్టి కృషితో జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు.

జిల్లా కలెక్టర్ ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబారిష్ తదితరులు ఉన్నారు.

**పోలింగ్ సరళి**

ఉదయం 10 గంటల వరకు 15.52 శాతం పోలింగ్ నమోదు..414 మంది తమ ఓటుహక్కునువినియోగించుకున్నారు.వారిలో280మందిపురుషులు,134 మంది మహిళలు ఉన్నారు.

మధ్యాహ్నం 12 గంటల వరకు 47.62 శాతం పోలింగ్ నమోదు..1270 మంది తమ ఓటుహక్కునువినియోగించుకున్నారు.వారిలో 778 మంది పురుషులు,492 మంది మహిళలు ఉన్నారు.

మధ్యాహ్నం 2 గంటల వరకు 74.58 శాతం పోలింగ్ నమోదు..1989 మంది తమ ఓటుహక్కునువినియోగించుకున్నారు.వారిలో1089మందిపురుషులు,900 మంది మహిళలు ఉన్నారు.మధ్యాహ్నం 4 గంటల వరకు 91.60 శాతం పోలింగ్ నమోదు..2,443 మంది తమ ఓటుహక్కునువినియోగించుకున్నారు.వారిలో 1387 మంది పురుషులు,1056 మంది మహిళలు ఉన్నారు.

# పండుగ వాతావరణంలో నిర్వహించే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భారీ సమావేశానికి ఆహ్వానం

**-ప్రజా ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పుర ప్రముఖులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ఆహ్వానం**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో. డిసెంబర్ 05 . పల్లె వెలుగు ):ఈనెల 7వ తేదీ జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో నిర్వహించే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భారీ సమావేశానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పుర ప్రముఖులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 995 ప్రాథమిక పాఠశాలలు, 110 ప్రాథమికోన్నత పాఠశాలలు, 294 ఉన్నత పాఠశాలలు వెరసి మొత్తము 1399 పాఠశాలల్లో పెద్ద ఎత్తున మెగా ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ఆహ్వాన పత్రికలతో అందరినీ ఆహ్వానించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 1.54 లక్షల మంది విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల ప్రగతితో పాటు, విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యం, ఆటలు, క్రీడలు లాంటి విన్యాసాలలో ప్రావీణ్యత, తోటి విద్యార్థులతో ప్రవర్తన, భావవ్యక్తీకరణ, పరస్పర సహకారం, నాయకత్వ లక్షణాలు తదితర విషయాలన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమావేశంలో చర్చించేలా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

విద్యార్థులో దాగి వున్న ప్రతిభను గుర్తించి ఆ మేరకు శిక్షణ ఇచ్చేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్యానికి కూడా పరీక్షించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంబంధిత విషయాలను కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 31 పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. మిగిలిన అన్ని పాఠశాలల్లో కూడా స్క్రీన్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టామని కలెక్టర్ వివరించారు. అదే రీతిలో పాఠశాలలకు కూడా గ్రేడింగ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. పూర్వ విద్యార్థులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారి సలహాలు, సహకారం తీసుకొని



పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పాఠశాలలో హాజరైన ఆహ్వానితులందరికీ శుభదిన్ భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 7వ తేదీన పండుగ వాతావరణంలో నిర్వహించుకొనే మెగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భారీ సమావేశానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ

**ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్య సేవ అన్ని విభాగాలలో టార్గెట్లను ఇంక్రీజ్ చేయండి**

**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ అన్ని విభాగాల హెచ్వోడీస్ లతో సమీక్ష సమావేశం**

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**

కర్నూలు పల్లె వెలుగు బ్యూరో...

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ విభాగాల %ూణం% తో ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

ఎన్టీఆర్ వైద్య సేవ

ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్య సేవ అన్ని విభాగాలలో టార్గెట్లను ఇంక్రీజ్ చేయాలని సంబంధించిన హెచ్వోడిలకు ఆదేశించారు.

ఈ హాస్పిటల్

ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ మరియు ఎన్టీఆర్ వైద్య సేవ ఇంప్లిమెంటేషన్ ఇంకా బాగా చేయాలన్నారు.

ఈ హాస్పిటల్ మరియు ఎన్టీఆర్ వైద్య సేవ అమలు చేయాలని అన్నారు.

ఆసుపత్రిలో పలు విభాగాలలో ఈ హాస్పిటల్ ల్యాబ్ మాడ్యూల్ ఇంప్లిమెంటేషన్ బాగా చేసినందుకు సంబంధించిన హెచ్వోడి లను అభినందించారు.

%ూ్రా% క్లినిక్ మాడ్యూల్ మరియు డిచ్ఛార్జ్ మాడ్యూల్ ఇంప్లిమెంటేషన్ చేయడానికి హౌస్ సర్జన్స్ మరియు పిజీ ల సేవలను ఉపయోగించుకోవాలని సంబంధించిన హెచ్వోడిలకు సూచించినట్లు తెలిపారు.

పలు విషయాలపై సమీక్ష

ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సంబంధించి వెంటిలేటర్లు లకు కావలసిన వారు ప్రపోజల్స్ పంపించాలని సంబంధించిన హెచ్వోడీలకు సూచించినట్లు తెలిపారు.ఆస్పత్రిలోని ఒపి మరియు ఐపీ ఎమ్మెల్సీ %మీాజ% కేసులకు సంబంధించిన ఇన్వెసిగేషన్స్ మరియు కేసీట్లలో ప్రాపర్ గా మైంటైన్ చేయాలని హెచ్ఓడిలకు ఆదేశించారు.

ఆసుపత్రిలో పేషెంట్ కు సంబంధించిన ఐపి మరియు ఒపి లలో యుహెచ్ ఐడి 11 అంకెల నెంబర్ కెసిట్ మరియు ఇన్వెస్టిగేషన్ లను ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని సంబంధించిన హెచ్వోడిలను ఆదేశించారు.

ఆసుపత్రిలో అన్ని ఒపి విభాగాలలో ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు వరకు వారి సంబంధిత సీనియర్ ఫ్యాకల్టీ వైద్యులు %ూ్రా% విభాగం అందుబాటు ఉండేలా చూసుకోవాలని హెచ్ఓడీలకు ఆదేశించినట్లు తెలిపారు.



రేడియాలజీ విభాగంలో ఎక్సరే క్యాసెట్ రీడర్స్ మరమ్మతులను చేయనున్నట్లు తెలిపారు.

అన్ని విభాగాలకు సంబంధించిన ఎమర్జెన్సీ డ్రగ్స్ లోకల్ పర్చేస్ కింద కొనడానికి వారికి కావాల్సిన డ్రగ్స్ కు సంబంధించి ప్రపోజల్స్ ఇవ్వాలని అన్నారు.

ఆసుపత్రిలోని ఎంఎన్ఓ లను ఎమర్జెన్సీ విభాగాలకు మరియు క్యాజువాలిటీ విభాగాలకు అందుబాటులో ఉండేలా డ్యూటీస్ వెయ్యాలని సిఎస్ఆర్ఎమ్ కి ఆదేశించారు.

ఆసుపత్రి వైద్య సదుపాయాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంలు, డా.శ్రీరాములు, %ఖవీజ% వైస్ ప్రిన్సిపాల్, డా.రేణుక దేవి, %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, డిప్యూటీ %జూ=మీా%, డా.హెమనలిని, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు, డా.ఇక్బాల్ హుస్సేన్, డా.రాజశేఖర్, డా.లక్ష్మీబాయి, డా.విశాల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# వరి ధాన్యం పండించే రైతాంగాన్ని ఆదుకోండి.

**పాలకుల నిర్లక్ష్యం, పక్పతి కోపానికి సమిధలుగా మారుతున్న రైతులు.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విన్నపం.**

శిరివెళ్ళ: పల్లె వెలుగు తుఫాను వల్ల వంట నష్టపోయి న ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా బృందం పర్యటించి, అనంతరం మహాదేవపురం వద్ద మాట్లాడుతూ పత్రిక ప్రకటన ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలనిప్రభుత్వాన్ని కోరారు. ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, జిల్లా కమిటీ సభ్యులు రాజు నాయక్, తెలుగు నరసింహులు, కిట్టన్న గార్లు మాట్లాడుతూ వరి, మునగ, మినుము మొదలగు పంటలకు నష్టం జరిగిందని, ప్రధానంగా

నంద్యాల జిల్లాలో సుమారు ఒక లక్ష 70 వేల ఎకరాల్లో వరి పంటను రైతాంగం వేశారని,ఇందులో రుద్రవరం, సిరివెళ్ళ, ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, మహానంది, వెలుగోడు మండలాల్లో అత్యధిక భాగం వరి పంట వేసిన రైతాంగం పకృతి శాపం , ఫెంగల్ తుఫాన్, ప్రభావం తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల , సకాలంలో మార్కెట్ సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయారు అన్నారు.

గత నెల 15వ తేదీ నుండి జిల్లాలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికీ జిల్లాలో సుమారు 70 వేల ఎకరాల వరకు వరి కోత జరిగినది. వరి కోసిన రైతన్న లు ధాన్యాన్ని కళ్ళల్లో మరియు రోడ్లపైన ఆరబెట్టుకొని ఫిసెల్ తుఫాను వల్ల ధాన్యం రాశుల కిందికి నీళ్లు వచ్చి తడిసిపోయాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా సరైన తార్పాలిన్ పట్టలు ఇవ్వకపోవడంతో, అద్దెకు తీసుకున్న టార్పాలిన్ పట్టలతో కప్పుకున్న, గాలి, వర్షం వల్ల పట్టలు లేచిపోయి, అధిక వర్షం ప్రభావంతో పంట తడిసి మొలకలు వచ్చి తీవ్రంగా నష్టపోయారు.



మరోవైపు నిలువుగా నిలబడి ఉన్న వరి కూడా గాలి ప్రభావంతో భూమి మీద పడిపోయి, నీళ్లలో తడిసి భంగమైనది. ఫలితంగా జిల్లాలోని వరి వేసిన రైతులందరూ తీవ్రంగా %ఎ%నష్టపోయారు.

. ఇంకోవైపు జిల్లాలో నవంబర్ 15 నుండి కోతలు మొదలైన కూడా అధికారులు మరియు పాలకులకు ముందు చూపు లేక జిల్లాలో ఏ ఒక్కచోట కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల పంట పండించుకున్న రైతాంగం కూడా అతి తక్కువ ధరకు మధ్య దళారులకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోయారు. ఒక ఎకరా పండించుటకు సుమారు 45 వేల రూపాయలు పెట్టుబడి అవుతున్న, పంట దిగుబడి కేవలం 30 బస్తాలు మాత్రమే వస్తున్నవి. మధ్య దళారులు మాత్రం75 కేజీల బస్తా కేవలం 1300 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారు.

ఇందులో తేమశాతం, సంచి తూకం పేరుతో ప్రతి బస్తాకు 7 8కేజీల వరకు తీసుకుంటూ రైతాంగాన్ని మోసంచేస్తున్నారు. మధ్య దళారుల దోపిడీతో రై తాంగం తీవ్రంగానష్టపోతున్న వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కానీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. దీన్నిబట్టి చూస్తే మధ్యదళారీలు, పాలకులు కుమ్మక్కై రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు, జిల్లా లోని ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఫెసల్ తుఫాను వల్ల పంట నష్టపోతున్న ప్రాంతాలను పరిశీలించి, నష్టాలను అంచనా వేసి, నష్టపరిహారం చెల్లించి రైతాంగని ఆదుకోవాలని, ఖరీఫ్ లో పంటలు వేసి నష్టపోయిన రైతులందరికీ పంటల బీమా వర్తింప చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. అలాగే తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రతి మండల కేంద్రాల్లోనైనా ధాన్యంకొనుగోలు కేంద్రాలు వెంటనేఏర్పాటు చేసి, ప్రభుత్వాలు ప్రకటించిన కనీసమద్దతు ధరల నుఅమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఖరీఫ్ పంటలతో పాటు రబీలో వేసిన పంటలు కూడా దెబ్బతిన్నవి. గత ప్రభుత్వం పంటల బీమాకు అవసరమైన ప్రీమియంను చెల్లించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రీమియం డబ్బులు రైతులే చెల్లించాలని చెప్పటం సరైన పద్ధతి కాదన్నారు. దేశ ప్రజలందరికీ అన్నం పెట్టే అన్నదాతల ఆత్మహత్యలు జరగకుండా ఉంటాలంటే ప్రభుత్వాలు వెంటనే రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుకోరారు.ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవారత్న అవార్డ్ అందుకున్న అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు..




నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో గత 4 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా నిస్వార్థ సేవ చేస్తున్నటువంటి అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ సంఘ సేవకులకు పోరుమామిళ్ల పట్టణంలోని మదర్ థెరిస్సా ఫౌండేషన్ వారు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా మథర్ థెరిస్సా సేవా రత్న పురస్కారం అందించారు. స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి ప్రతి ఒక్కరిని అభినందించాలనే సంకల్పంతో గురువారం స్వచ్ఛంద సేవకులకు అవార్డ్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు సంఘ సేవకులు ఏపి ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి , చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , చిత్తా శేఖర్ రెడ్డి చేతుల మీదుగా మథర్ థెరిస్సా సేవారత్న అవార్డ్ అందుకోవడం జరిగినది. పురస్కారం అందుకున్న అనంతరం సాయి సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్ధంగా సేవ చేస్తూ సేవలో సంతోషాన్ని వెతుక్కుంటూ జీవనం సాగిస్తూ పెద్దలు తల్లితండ్రులు నేర్పిన మంచి మాటలు ఆచరిస్తూ ముందుకు సాగుతూ చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ పురస్కారమే కాకుండా గతంలో కూడా చాలా పురస్కారాలు పలు రకాల స్వచ్ఛంద సంస్థల వారు పిలిచి సత్కరించారన్నారు. అవన్నీ కూడా జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఆధ్యాత్మికంగా విద్య నేర్పిన సద్గురువుల యొక్క గొప్పతనమని సాయి సుదర్శన్ రావు తెలిపారు.నాకు ఈ అవార్డ్ అందించిన చిత్తా రవిప్రకాష్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలియజేశారు.అన్ని సేవలకన్నా ప్రముఖంగా మిగిలిన ఆహారాన్ని సేకరించి పంచడం ద్వారా చాలా మంచి పేరు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థల యాజమానులు పాల్గొన్నారు.

## డాక్టర్ మధుసూదనరావుకు ప్రతిష్టాత్మక ఐఎంఏ జాతీయ జీవితకాల సాఫల్య పురస్కారం



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 పల్లె వెలుగు భారతీయ వైద్య సంఘం ప్రతిఏటా నిర్వహించే జాతీయ మహాసభల సందర్భంగా ఇచ్చే పురస్కారాలలో భాగంగా, దేశంలో ఒక వైద్యునికి అందించే ఐఎంఏ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు (జీవితకాల సాఫల్య పురస్కారం) ఈ సంవత్సరం నంద్యాలకు చెందిన ప్రముఖ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మధుసూదనరావును అవార్డ్స్ కమిటీ ఎంపిక చేసిందని ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి అనిల్ నాయక్ ఢిల్లీ కేంద్ర కార్యాలయం నుండి రాష్ట్ర ఐఎంఏ శాఖకు సందేశం పంపించారు.

డాక్టర్ చిత్తలూరి మధుసూదనరావు గత మూడు దశాబ్దాలకు పైగా నంద్యాల ప్రాంతంలో చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులుగా చేస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ, ప్రతి ఏటా గత 17 సంవత్సరాలుగా దేశంలోని యువ ఈ ఎన్ టీ వైద్యులకు ప్రత్యక్ష శస్త్ర చికిత్సల కార్యశాల నిర్వహించి శిక్షణ ఇస్తున్నారని అవార్డ్స్ కమిటీ ఎంపిక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఏటా గత 30 సంవత్సరాలుగా ఉచిత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నారని,అదే విధంగా సామాజిక, కళా సేవలు విస్తృతంగా చేస్తున్నారని ప్రశంసించారు. ఈ అవార్డు ను డిసెంబర్ 27,28 వ తేదిలలో హైదరాబాద్ లో నిర్వహించ నున్న 99 జాతీయ మహా సభలలో అందచేసి సత్కరిస్తారు.

ఐఎంఏ ప్రతిఏటా జాతీయ మహాసభల సందర్భంగా నలుగురిని దేశవ్యాప్తంగా ఉన్న ఐఎంఏ వైద్యుల నుండి విశిష్ట పురస్కారాల కోసం ఎంపిక చేస్తారు. వాటిలో రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు డాక్టర్ మధుసూదనరావుకు, గతవారం ప్రకటించిన సామాజిక సేవలకు అందించే డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక పురస్కారం డాక్టర్ రవి కృష్ణ ఎంపిక కావడం, ఇద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాలకు చెందిన వైద్యులు కావడం విశేషమని ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నందకిషోర్, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ నంద్యాల వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పరిశ్రమలు వస్తేనే కరువు ప్రాంతాలు అభివృద్ధి చెందేది

**-అర్ఎస్యూ రాష్ట్ర కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్**




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ కర్నూలు జిల్లా 10.వ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు టెక్నాలజీ ఈ రోజుల్లో ప్రతి మనిషికి సెల్ ఫోన్ అనేది ఒక బాడీ పార్ట్ గా తయారైందని దాని నుంచి వచ్చే టెక్నాలజీ మంచికి చెడుకు 60 శాతం చెడు కే ఉపయోగపడుతుందని తెలిపారు కర్నూలు జిల్లా వెనకబడిన ప్రాంతమని ఇక్కడ ప్రతి సంవత్సరం 4 లక్షల మంది ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవన ఉపాధి కల్పించుకుంటారు కావున ఈ ప్రాంతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని పరిశ్రమలు తీసుకురావాలని అన్ని విధాలుగా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కర్నూలు నగర అధ్యక్షులు అనకల శ్యాంప్రసాద్ లెక్చలేర్ నరహరి అర్ఎస్యూ నాయకులు పాల్గొన్నారు

# కష్టపడ్డ వారందరికీ పార్టీలో గుర్తింపు . మాండ్ర

### పారుమంచాల గ్రామం లో కడియం వెంకటేశ్వర్ల యాదవును సన్మానించిన చల్లా రామకృష్ణారెడ్డి

**జూపాడుబంగ్లా డిసెంబర్ 5 పల్లె వెలుగు** ఆంధ్ర రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా జూపాడుబంగ్లా మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్ నియమితులయ్యారు.

తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారందరికీ పార్టీ గుర్తింపు ఇస్తుందని నంద్యాల పార్లమెంట్ టిడీపీ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ కు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవిని ప్రభుత్వం కట్టబెట్టిన సంగతి తెలిసిందే. అందుకు వెంకటేశ్వర్లు యాదవ్ కు స్వగృహంలోకు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వెంకటేశ్వర్లు యాదవ్ మొదటి నుంచి పార్టీకి చాలా కష్టపడ్డారని అంతేకాకుండా పార్టీకి ఎన్నో సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు.

టిడిపి సభ్యత్వ నమోదు గ్రామాల్లో వేగం పెంచాలని సంవత్సరానికి 50 రూపాయల చొప్పున ఇన్సూరెన్స్ చెల్లిస్తే ఐదు లక్షలు బీమా వస్తుందని గ్రామాల ప్రజలకు నాయకులు వివరంగా తెలుపాలని అన్నారు. నాకు పదవి రావడానికి మాండ్ర శివానందరెడ్డి ఎంతగానో కృషి చేశారని ఆయనకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా శివరామి రెడ్డి, టీడీపీ గ్రామ నాయకులు %చీ%. అబ్దుల్



రావుఫ్ టీడీపీ మైనారిటీ నాయకులు %ూా%. ఉమామహేష్, జాఫర్ మియా, మొల్ల కాలం, మొల్ల హబీబ్, ఖలీందర్, సుబ్బడ్డీ, గొల్ల మధు, లవన్ మహేష్, వెంకటేష్, నగేష్, మద్దిలేటి, హనుమన్న సుధాకర్, సుంకన్న, కురువ మల్లయ్య, కృష్ణ ఎల్లయ్య, శ్రీను చాకలి రాజు, వెంకటరమణ, మాదిగ ఏసన్న, శేఖర్, ప్రకాష్వెం, వెంకటేశ్వరలు యాదవ్, పాల్గొన్నారు.

# కృష్ణా నదిఒడ్డున గుర్తు తెలియని శవం లభ్యం



**కొత్తపల్లి: డిసెంబర్ 5 పల్లె వెలుగు**

మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలోని కృష్ణానది ఒడ్డున ఓ గుర్తుతెలియని శవం లభ్యమయిందని ఎస్ఐ ఎం. కేశవ అన్నారు. గురువారం ఆయన తెలిపిన వివరాలమేరకు మండల పరిధిలోని ఎరమ్రకం గ్రామం పొలిమేర కృష్ణానది ఒడ్డున ఉన్న వీరభద్రదుర్గం గ్రామం దగ్గర గరిగల దిన్నే ప్రాంతంలో శ్రీశైలం వెనుక జలాలలో గుర్తు తెలియని శవం లభ్యమయిందన్నారు. ఆ ప్రదేశానికి విధులు నిర్వహించేందుకు వెళ్లిన ఫారెస్ట్ అధికారి కావేరి స్థానిక పోలీస్ స్టేషన్లో కృష్ణానది ఒడ్డున ఓ శవం పడిఉందని సమాచారం ఇచ్చారన్నారు. దీంతో సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని నదిఒడ్డున పడిన మృతదేహాన్ని పరిశీలించామన్నారు. ఆ మృతదే హం నాలుగు రోజుల క్రితం పడినట్లుగా ఉందని తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం అక్కడే చేసేందుకు నంద్యాల నుండి ప్రభుత్వ వైద్యులను పిలిపించి, ఆ ప్రాంతంలోనే పోస్టుమార్టం చేయించామన్నారు. అవ్యక్తి మరణానికి గల కారణం తెలియలేదని వివరించారు. చనిపోయిన వ్యక్తి వయస్సు సుమారు 50 నుండి 60 సంవత్సరాలు ఉండవచ్చునని, క్రీమ్ కలర్ ఫుల్ షర్ట్ (చొక్కా), బూడిద రంగు నిక్కరు దరించినాడని, చేతికి పూసల బ్యాండ్, నలుపురంగు దారం ఉన్నాయని వెల్లడించారు. చనిపోయిన వ్యక్తి గురించి ఏదైనా సమాచారం తెలిసి ఉంటే పోలీస్ స్టేషను 9121101185 సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ విషయమై ఫారెస్టు అధికారి కావేరి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## దంచికొట్టిన వాన'



**కొత్తపల్లి: డిసెంబర్ 5 పల్లె వెలుగు**

మండలంలో గురువారం సాయంత్రం సమయంలో ఉన్నట్టుండి వర్షం దంచికొట్టింది. గువ్వలకుంట్ల వీరాపురం, నందికుంట, బావాపురం, లింగాపురం, శివపురం, సింగరాజుపల్లె గ్రామాలతోపాటు మరికొన్ని గ్రామాలు, మండల కేంద్రంలో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమై వర్షపు నీటిలో వాహనాలు, ప్రజలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే గ్రామాల్లో రైతన్నలు కోసిన వరి పంట ఆరబోసిన సమయంలో వర్షం పడడంతో వరి తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ వర్షాలకు కొన్ని గ్రామాల్లో కంది, మినుము మరికొన్ని పంటలు పూత దశలో ఉండడంతో వర్షానికి పూర్తిగా దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని గ్రామాల్లో వరిపైరు క్రిందపడిపోయాయి.

## నేటి నుండి గ్రామ సదస్సులు

**జూపాడుబంగ్లా డిసెంబర్ 5 పల్లె వెలుగు**

జూపాడుబంగ్లా మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో డిసెంబర్ ఆరవ తేదీ నుంచి జనవరి ఎనిమిదో తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవిన్యూ సమస్యలతో ప్రజలు నష్టపోతున్నారని గ్రహించి రెవిన్యూ గ్రామసభల ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కరించాలని ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు గమనించి వారి రెవెన్యూ సమస్యలపై గ్రామ సభలలో సమస్యలపై అర్జీల రూపంలో అధికారులకు తెలిపి పరిష్కరించుకోవచ్చని సూచించారు.




## మహానంది మండలంలో నేటి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం

### రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోండి తహసీల్దార్ పి.రమాదేవి



**మహానంది డిసెంబర్ 5పల్లె వెలుగు** గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈనెల 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మహానంది తహసీల్దార్ పి.రమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూవివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఈ మేరకు సెక్షన్ 22%ూా% భూ ఆక్రమణలు, ఫ్రీ హోల్డ్ భూములు, వివిధ రకాల సంబంధించిన భూ సమస్యలు సంబంధించి బాధిత రైతులు రెవెన్యూ సదస్సులలో పాల్గొని అర్జీలు సమర్పించవచ్చునని తెలిపారు. ఇక్కడ పరిష్కారం కాని వాటిని ఉన్నత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈనెల 6వ తేదీన బుక్కాపురం, 10న అల్లినగరం, 12 న తమ్మడపల్లి, 13 న గాజులపల్లి, 17న బొల్లవరం, 18 అబ్బిపురం, 19 న గోపవరం, 20 న ఆర్.ఎస్.గాజులపల్లె, 21 మసీదుపురం ,24 న బసాపురం, 26 న నందిపల్లి 27 న సీతారామపురం, 28 వ తేది తిమ్మాపురం గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. పై తెలిపిన తేదీలలో ఆయా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ సదస్సులను వినియోగించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

## నేలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



**మహానంది డిసెంబర్ 5 పల్లె వెలుగు**

నేలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహానంది ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.వి.జయలక్ష్మి పేర్కొన్నారు. మహానంది వ్యవసాయ కళాశాలలో ప్రపంచ నేల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేల పరిరక్షణకు చెట్లను పెంచాలన్నారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యాజమాన్య చర్యలు, నేల కోతకు గురి కాకుండా నివారణ చర్యలను విద్యార్థులకు తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం విద్యార్థులచే నేల పరిరక్షణ సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వకృత్వ పోటీలలో గెలుపొందిన గ్లేరీ, రమ్యశ్రీ, రూప, సాయికుమార్ లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.ఫరీదా, డా.వి. శివజ్యోతి ,డా.గీత శిరీష, డా. స్వరాజ్యలక్ష్మి, డా. ఈఎస్వి నారాయణరావు, డా.ప్రభాకర్ డా.పి.ఉమామహేశ్వరి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## డాక్టర్ సాగరిక నిర్లక్ష్యం వల్లే నిండు గర్భిణి మృతి- సిపిఎం.

### గర్భిణి మృతి పై జిల్లా వైద్యాధికారులు విచారణ జరిపించండి- సిపిఎం.




**బేతంచెర్ల డిసెంబర్ 5 పల్లె వెలుగు** బేతంచర్ల పట్టణంలో దుర్గా పేట కాలనీలో నిండు గర్భిణీ మృతి పై విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వై.బి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గురువారంనాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైదు మణి అనే నిండు గర్భిణి, డాక్టర్ సాగరిక నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందని వీటిపై విచారణ జరిపించాలని వారు కోరారు. గర్భిణీ కాళ్ల వాపులతో ఉన్నందున పట్టణంలో గవర్నమెంట్ హాస్పిటల్ కు రావడం జరిగిందని,అయితే వాళ్ళు గతంలో హాస్పటల్లో చూయించుకున్న స్కానింగ్ రిపోర్ట్స్ చూడకుండా,నా దగ్గర ఒక్కసారి కూడా నేను పెట్టిన క్లినిక్ లో చూయించుకోలేదు. కాబట్టి నేను చూడను అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిందని వారన్నారు. అయితే బిపి ఎక్కువగా ఉండటం వల్ల అక్కడ ఉండేటువంటి ఆశ వర్కర్ బిపి చెక్ చేస్తే ఎక్కువ ఉందని డాక్టర్ సాగరిక కు చెపితే ఒక టాబ్లెట్ ఇచ్చి పంపించింది తప్ప గర్భిణీ ఎటువంటి పరిస్థితుల్లో ఉంది అని కూడా చూడలేదని ఇలాంటి నిర్లక్ష్య డాక్టర్ పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. గతంలో ఇలాంటి సంఘటన జరిగిన కూడా ఆమె ధోరణి మారడం లేదని వారు అన్నారు. ఇదే కాకుండా ఎంతోమంది డబ్బులు లేక బనగానపల్లె గవర్నమెంట్ హాస్పిటల్లో స్కానింగ్ తీయించుకొని ఈమె దగ్గరికి వస్తే నా దగ్గర చూసుకుంటూనే నేను చూస్తాను లేకపోతే నేను చూడను అని ఎంతోమందిని వెనక్కు పంపించిన సందర్భాలు కూడా ఉన్నాయని వాళ్ళు తెలిపారు. డాక్టర్ సాగరిక ప్రైవేట్ క్లినిక్ పెట్టిన వాటిలోనే స్కానింగ్ చూయించుకుంటేనే చూస్తాది తప్ప గవర్నమెంట్ హాస్పటల్లో స్కానింగ్ తీయించుకొని చూపిస్తే అస్సలు పట్టించుకోవడంలేదని వారు అన్నారు. అయితే ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా ఉండాలంటే ఇలాంటి నిర్లక్ష్య డాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే వీటిపై విచారణ జరిపించి ఆ గర్భిణి మృతికి కారకురాలైన డాక్టరు సాగరికపై తక్షణమే జిల్లా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని వాళ్లు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వీటిపై ఆధారలతో సహా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మద్దిలేటి, రామాంజనేయులు, సంజీవ రాయుడు, రాజబాబు, వేణుగోపాలు, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్. వంగల లక్ష్మీ దేవమ్మ



**జూపాడుబంగ్లా డిసెంబర్ 5 పల్లె వెలుగు** మండల పరిధిలోని తాటిపాడు గ్రామంలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి వంగల లక్ష్మీ దేవమ్మ గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంగల లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ డ్రైనేజీ పనుల వల్ల ప్రజలకు సౌకర్యం కలుగుతుందని ఆమె అన్నారు. డ్రైనేజి నిర్మాణ పనులను నాణ్యతగా నిర్మాణం చేసే త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా తన కష్టంగా భావించి కష్టాన్ని తొలగించే సర్పంచ్ దొరకడం మా అదృష్టం అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, రంగారెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మణ గౌడ్, శ్రీనివాస గౌడ్, మన్సూర్ భాష, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడుల్లో 71 మద్యం బాటిల్ స్వాధీనం ముగ్గురు అరెస్ట్ :ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 5 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నాడు నంద్యాల డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ దాస్ ఆళ్లగడ్డ ఎక్సైజ్ ఎస్సైలు సరస్వతి శ్రీనివాస్ తో కలిసి రుద్రవరం మండలం ఆలమూరు మరియు గోస్పాడు మండలం ఎం కృష్ణాపురం మరియు ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లి గ్రామాలలో బెల్ట్ షాపులపై. దాడులు చేసి ముగ్గురు వ్యక్తులనుఅరెస్టు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 71 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నామని అలాగే మోటార్ బైక్ ను సీజ్ చేయడం జరిగిందని జరిగింది ఆళ్లగడ్డ ఎక్సైజ్ సీఐ వై విజయకుమార్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు

## బెల్లపు ఊట ధ్వంసం

### సీఐ కిషోర్ కుమార్,



**ఆత్మకూరు డిసెంబర్ 5 పల్లె వెలుగు** , మండల పరిధిలోని కొట్టాల చెరువు గ్రామ అడవి ప్రాంతంలో గురువారం సారా స్థావరాలుపైదాడులునిర్వహించారు,,తయారుసిద్ధంగా ఉన్న900, లీటర్లబెల్లంఊటను నంద్యాలజిల్లాఎక్సైజ్.సూపరింటెండెంట్ రవికుమార్,అదేశాల మేరకుజిల్లాఅసిస్టెంట్ఎక్సైజ్.సూపరింటెండెంట్ ,.రాముడు ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు,

ఈసందర్భంగాఎక్సైజ్.సిఐ కిశోర్ కుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారు సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసికేసునమోదుచేశామన్నారు, నాటసార తయారీ విక్రీయం రవాణా చట్టరితే నేరమని అన్నారు అలాగే సార త్రాగడం ప్రాణాంతకం అని ఎన్నో కుటుంబాలు సారా వల్ల చిన్న భిన్నమై న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు,.ప్రతి గ్రామానికి సారా లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకే ఆయా గ్రామాల ప్రజలకు సహకరించి సారాను పూర్తిగా నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరారు, సారాపై ఎలాంటి సమాచారం తెలిపిన

9440902585,9177299067, 8328307774. నంబర్లకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు, ఈ దాడులలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు వీరస్వామి, జగదీష్,వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం: రేవంత్ రెడ్డి

కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్నారు. ఈ నెల 9న విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. మనలో తమిళనాడు స్ఫూర్తి లోపించిందని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని, 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వం అవుతుందన్నారు. ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండటం రాష్ట్రానికి మంచిదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని... ఆయన తన చతురతతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని సూచించారు. కేసీఆర్ గారూ... అసెంబ్లీ సమావేశాలకు రండి, సూచనలు ఇవ్వండని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**మీ పిల్లలు తప్పు చేస్తే సర్ది చెప్పాలి**

కుటుంబ పెద్దగా మీ పిల్లలు (బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి) తప్పు చేస్తే వారికి సర్ది చెప్పాలని సూచించారు. కేసీఆర్ సభకు వచ్చి పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కేసీఆర్ ఇష్టపడ్డా... లేకున్నా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంచి సంప్రదాయం ఉండేదని, సభలో కొన్ని అంశాలపై చర్చించి ఆ తర్వాత ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా అప్పటి మంత్రులను కలిసి... నిధులు రాబట్టుకునే వాళ్లమని గుర్తు చేసుకున్నారు.

కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు అలాంటి అవకాశం లభించలేదన్నారు. కనీసం సీఎం సచివాలయానికి కూడా రాలేదన్నారు. ప్రజలు అన్నీ గమనించి బీఆర్ఎస్‌ను అధికారానికి దూరం చేశారన్నారు. ఇప్పటికైనా వారి ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. మీ పిల్లలిద్దర్నీ మా పైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఎవరినో నిందించుకుంటూ కాలం గడపడం లేదని... ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వెళుతున్నామన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి రిప్రజెంటేషన్ ఇచ్చి సమస్యలపై చర్చించే వారని, వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో ప్రభుత్వానికి సూచనలు చేశారన్నారు. లోపాలను సరిదిద్దుకోవాలని ప్రతిపక్షాలు చెప్పాలన్నారు. కానీ వారు సభకే రావడం లేదన్నారు. ఈ నెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, దీనికి సంబంధించి ఏమైనా సూచనలు ఉంటే అక్కడ చెప్పాలన్నారు.

కాగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికే ప్రభుత్వం ఇల్లు చెందాలనేది తమ లక్ష్యమన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు: మంత్రి నాదెండ్ల




ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు.

అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం కోసం ముంబై చేరుకున్న అమిత్ షా, చంద్రబాబు

ఈ ప్రమాణ స్వీకార వేడుకకు బాలీవుడ్ ప్రముఖులు షారుక్ ఖాన్, రణ్‌బీర్ కపూర్, రణ్‌వీర్ సింగ్ కూడా హాజరవుతున్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు ఫడ్నవీస్ తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

**ఫడ్నవీస్‌పై పెద్ద బాధ్యత: అమృత ఫడ్నవీస్**

ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు ఆయన భార్య అమృత ఫడ్నవీస్‌ను మీడియా పలకరించింది. ఫడ్నవీస్ ఆరోసారి ఎమ్మెల్యేగా గెలిచారని, మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని తెలిపారు. ఈ విషయంలో ఆనందంతో పాటు ఆయనపై అతిపెద్ద బాధ్యత ఉందనే విషయం అర్థమవుతోందన్నారు.

## పనిచేయాలంటే ఉండండి... లేదంటే వెళ్లిపోండి

మ రో ప్రాంతానికి వెళ్లిపోవచ్చన్నారు. ప్రజలను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవన్నారు. భూముల విలువ పె రిగిన నేపథ్యంలో చిన్న చిన్న వివాదాలు ఏర్పడుతున్నా యన్నారు. చివరికీ అన్నదమ్ముల మధ్య ఆ వివాదాలు లేకపోలేదన్నారు. చిన్న వివాదాలే పెద్దవిగా మారక మునుపే పరిష్కారం చూపా ల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మరికొన్ని ప్రాం తాల్లో లేని సమస్యలను సృష్టిం చుకుంటున్నారని, సామ రస్య పూర్వకంగా పరిష్కరించు కోవాలని సూచించారు. నియోజకవర్గంలోని మండలాల్లో నిర్వహించే రెవెన్యూ స దస్సుల్లో అధికారుల దృష్టికి సమస్యలు తీసుకొచ్చి, పరిష్క రించుకోవాలని ప్రజలకు సూచించారు. రెవెన్యూ సదస్సుల ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఈ పాలన ఇందిరమ్మ నాటి ఎమర్జెన్సీని తలపిస్తోంది: కవిత

తెలంగాణలో పాలన ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని తలపిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆమె పోలీస్ స్టేషన్ వెళ్లి వారిని కలిశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరించారు.

పాడి కౌశిక్ రెడ్డి ఏసీపీకి ఫోన్ చేసి అపాయింట్‌మెంట్ తీసుకొని బంజారాహిల్స్ స్టేషన్‌కు వెళ్లినట్లు చెప్పారు. అక్కడ ఏసీపీ లేకపోవడంతో సీఐని ఫిర్యాదు తీసుకోవాలని కోరారని వెల్లడించారు. సీఐని ప్రశ్నించినందుకు కౌశిక్ రెడ్డిపై కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లినందుకు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డిలని అరెస్ట్ చేశారని విమర్శించారు.

ఈ ప్రభుత్వానికి కనీసం ఫిర్యాదు తీసుకునే ధైర్యం లేదన్నారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అంశంలో హైకోర్టు కీలక ఆదేశాలు

వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది.

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.

భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందని ఏఏజీ హైకోర్టుకు తెలిపారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే నిధులను 40 శాతం పెంచినట్లు తెలిపారు.

పీఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాలని విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కమిటీలు సరిగ్గా పని చేసేలా ఆదేశించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.

## మహానంది వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహణ



**మహానంది డిసెంబర్ 5 పల్లె వెలుగు** రైతులు నూతన టెక్నాలజీని వాడుతూ సాంప్రదాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ సుబ్బారామిరెడ్డి,డాక్టర్ త్రివిక్రమ్ రెడ్డి తెలిపారు.మహానంది మండలం అల్లినగరం గ్రామంలో మహానంది వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా రైతు సదస్సు నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వ్యవసాయ స్టాల్స్ పరిశీలించి ,వారిని అభినందించారు.విద్యార్థులు అదునాతనమైన టెక్నాలజీని ఉపయోగించి,రైతులకు ఉపయోగపరమైన ఆవిష్కరణలు వైపు దృష్టి కేంద్రీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ,డాక్టర్ ఎల్ విజయభాస్కర్, డా.సుబ్బారెడ్డి ,డాక్టర్ గణేష్, డాక్టర్ చంద్రశేఖర్, శ్యాంప్రసాద్ గౌడ్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వై.మాధవి ,శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## పంట నష్ట పరిహారం పొందిన బాధితులు




**వెలుగోడు డిసెంబర్05 పల్లె వెలుగు** ఈరోజు అడవి జంతువుల వల్ల పంట నష్టపోయిన నల్లకాల్వ రైతులకు శ్రీ ఎం. ఏ. ఖాన్ ఎఫ్ ఆర్ ఓ. వారి అద్వర్యంలో 53200/- రూపాయల చెక్కులు పంచడం జరిగినది. పాల్గొన్నవారు శ్రీ ఎస్. గోపి, ఎఫ్ ఎస్ ఓ, శ్రీమతి ఎం . సుజాత ఎఫ్ బి ఓ

## బెడ బుడగజంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలి.

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 05 . పల్లె వెలుగు** :బెడ బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని ఢిల్లీ లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని బేడ బుడగ జంగం కులం చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సమూహం అని, కేంద్ర స్థాయిలో షెడ్యూల్డ్ కులాల (%ాజ%) జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉన్నందన్నారు.



బేడ బుడగ జంగం కులం ఒక సంచార సమాజం, మానవ శాస్త్ర, సాంస్కృతిక లక్షణాలలో విభిన్నమైనదని. వీరి పూర్వీకులు జీవనోపాధి కోసం వివిధ సరిహద్దు ప్రాంతాలకు వలస వచ్చారని. శతాబ్దాలుగా, వారు జానపద కళలను ప్రదర్శిస్తున్నారని , కానీ వారి సంచార జీవనశైలి కారణంగా, వారు ఏ నిర్దిష్ట గ్రామ సమాజంలో కలిసిపోలేదన్నారు. ఇది సామాజిక హోదా, ఆర్థిక శక్తి లేదా రాజకీయ ప్రాతినిధ్యం లేని తీవ్ర దుర్బలమైన స్థితిలో సమాజాన్ని వదిలివేసిందని. సమాజం విద్యలో వెనుకబడి అత్యంత పేదరికంలో ఉందని. వారి కష్టాలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బెడ బుడగ జంగం కులస్థులకు న్యాయం చేసేందుకు నిబద్ధతతో కృషి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2019, 2023లో ఆ వర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ఆమోదం తెలుపుతూ, వారి రిజర్వేషన్ హక్కులను పరిష్కరిస్తూ తీర్మానం చేసిందని కేంద్రమంత్రి కి వివరించారు . సంఘం యొక్క ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనాలు దీనికి మద్దతు ఇచ్చాయని, ప్రత్యేకించి, 06-10-2023 నాటి ఉత్తరం నం. 7297/%ాఔ-జు%/2008 ద్వారా ఇటీవలి ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపబడింది, దీని కింద 61లోని ప్రాంతీయ భేదాల చట్టం 2002 సవరణ కోసం ఒక నివేదిక సమర్పించబడింది. బెడ బుడగ జంగం కులానికి షెడ్యూల్డ్ రిజర్వేషన్ హక్కులు కల్పించండని . అయినప్పటికీ, రాష్ట్ర స్థాయిలో ఈ ప్రయత్నాలు ఆమోదాలు ఉన్నప్పటికీ, సంఘం ఇప్పటికీ భారత ప్రభుత్వం నుండి తుది ఆమోదం కోసం వేచి ఉందన్నారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యను పరిష్కరించి, బెడ బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చే హక్కును కల్పిస్తూ నిర్ణయం తీకుకుంటారని,

ఈ చేరిక ఈ సమాజం ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయాలను సరిదిద్దడమే కాకుండా, తరతరాలుగా కష్టాలు అనుభవిస్తున్న ఈ సంచార దళితుల జీవితాల్లో వెలుగులు నింపడంతోపాటు వారికి అవసరమైన సామాజిక మరియు ఆర్థిక అభ్యున్నతిని కూడా అందిస్తుందని . బెడ బుడగ జంగం కులస్థులకు న్యాయం జరగాలని, వారి రాజ్యాంగ హక్కులు ఎట్టకేలకు పునరుద్ధరింపబడాలని నా ప్రగాఢ ఆశ అని,

ఈ విషయంలో అవసరమైన చర్యను వేగవంతం చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.